క్లుప్తంగా

వెంకటలక్ష్మి నియామకంపై హర్షం

జి.మాడుగుల: వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలిగా డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మిని పార్టీ అధిష్టానం నియమించింది. ఆమె నియామకంపై సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు గసాడి రెడ్డిబాబు, చిన్నబాబుఆచారి, లకే నర్సింహమూర్తి, గబ్బాడి రవి, చినమత్స్యకొండంనాయుడు, ఉత్తర వేణుబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో తదితరులు

అనంతగిరి:మండలంలోని చిలకలగెడ్డ ఎంపీపీ పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్లను ఎంఈవో ఎల్.బి.వెంకటరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు దామోదారం, త్రినాథరావు, సభ్యులు రమేష్, నురేష్, లోకులదాస్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

జీకే వీధి మండలంలో..

గూడెంకొత్తవీధి: పీఆర్‌టీయూ కేలండర్, డైరీని గురువారం మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ పెదవలసలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యువిగిరి, మండల అధ్యక్షుడు కుమార్, ఉపాధ్యక్షుడు వరహాలుబాబు, సభ్యుడు ఆనంద్ పాల్గొన్నారు. గూడెంకొత్తవీధిలో జరిగిన పీఆర్‌టీయూ టీచర్స్ కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాశేశ్వరరావు, బగవత్‌రాం, రవిలక్ష్మి సత్యపావని పాల్గొన్నారు.



పెదవలసలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

వై.రామవరంలో వీధి కుక్కల బెడద



వై.రామవరం బస్టాండు ఆవరణలో వీధి కుక్కలు

వై.రామవరం: మండల కేంద్రమైన వై.రామవరంలో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులను, స్థానిక బస్టాండు ఆవరణలో ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామానికి చెందిన గుడ్ల కోటేశ్వరరావు అనే గిరిజనుడిని మూడు సార్లు కుక్కలు కరిచాయి. ఇటీవల సుమారు 15 మందిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. పంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

కోట ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



టాబ్‌లతో విద్యార్థులు

వై.రామవరం: మండలంలోని కోట గ్రామ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని 28 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి,ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ జి చిన్నారావు, ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, విద్యాశాఖ పీఆర్‌పీలు ఆనంద్, బుల్లిదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు రేవళ్లులో గడపగడపకు

కొయ్యూరు: రేవళ్లులో శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో మేరీరోజ్ గురువారం తెలిపారు. ముఖ్యఅతిథిగా పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొంటారనిచెప్పారు. మధ్యాహ్నం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఉదయం ఎంపీడీవో కార్యక్రమంలో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేస్తారనిచెప్పారు. అన్ని శాఖలఅధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గూడెంకొత్తవీధిలో పింఛన్లు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

- ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి: పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా జీకే వీధిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోనే అత్యధికంగా గూడెంకొత్తవీధి మండలానికి ప్రభుత్వం 600 పింఛన్లను మంజూరు చేసిందన్నారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నట్టు ఆమె తెలిపారు

ఈకార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, జెడ్పీటీసీ శివరత్నం, సర్పంచ్ సుభద్ర వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, చింతపల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ రాజులమ్మ, ఉపాధ్యక్షుడు ఎర్నియా, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు ముందే వచ్చిన సంక్రాంతి – అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: పింఛన్ నగదు పెంపు, అర్హులైన వారికి కొత్తగా పింఛన్ మంజూరు కావడంతో అవ్వాతాతలకు, వితంతువులు,వికలాంగులకు ముందే సంక్రాంతి పండగ వచ్చిందని అరకు ఎమెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటరావు అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పింఛను మంజూరు చేసిందని చెప్పారు. మండలంలో కొత్తగా 335 మంది పింఛను మంజూరైందని, మొత్తం 7,227మందికి ప్రభుత్వం ప్రతీ నెలా ఈ రూ.2 వేలకోట్లు అందజేస్తోందని తెలిపారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొర్ర నాగరాజు,సర్పంచ్‌లు గుమ్మ శ్యామ్‌సుందర్,సాంబ,వెంకట్,దనసాని సత్యవతి,ఈశ్వరమ్మ,పుష్పాలమ్మ,ఎంపీటీసీలు భీమలింగేశ్వరరావు,కొండమ్మ పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న గజ్జయ్యదొర

ఆడాకులలో..

కొయ్యూరు : ఆడాకుల సచివాలయంలో గురువారం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి అప్పన గుజ్జయ్యదొర సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని సీఎం వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు.

అలగాం గెడ్డపై వంతెన నిర్మాణానికి రూ.1.95కోట్లు



గెడ్డపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టే స్థలపరిశీలిస్తున్న డీఈ రవికుమార్, ఎంపీటీసీ సన్యాసిదొర

జి.మాడుగుల: మండలంలో పెదలువ్వాసింగి అలగాం గెడ్డపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.95 కోట్లు మంజూరు చేసింది. గ్రామస్తుల వినతులపై ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసింది.దీంతో గురువారం పీఆర్ డీఈ రవికుమార్, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పందుదొర, ఏఎంసీ డైరెక్టర్ ఈశ్వర్‌పడాల్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. నిధుల విడుదలకు చొరవ చూపిన ఎంపీ గొడ్డేటి మాధవికి, ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు వీఆర్ పురం,చింతూరు మండలాల వలంటీర్ల సమావేశం



సమావేశ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి

వీఆర్‌పురం: రెండు మండలాలకు సంబంధించిన గ్రామ వలంటీర్లు, సచివాలయ పరిధి కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశాన్ని వీఆర్‌పురం మండలంలోని ములకనపల్లి పంచాయతీ పరిధి నూనెవారి గూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్నారు. వీఆర్ పురం, చింతూరు మండలాల వలంటీర్ల సమావేశ ప్రదేశాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతారని, ఈ సందర్భంగా కొత్త పింఛన్లు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణీంద్ర, ఎస్టీ ఎస్సీ మానీటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు వై.రామలింగారెడ్డి,ముత్యాల శ్రీనివాస్,ముత్యాల మురళి,మాదిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పశుసంవర్ధక శాఖ ఏడీ అశ్వత్థామ



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ అశ్వత్థామ

డుంబ్రిగుడ: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పశుసంవర్ధక శాఖ ఏడీ అశ్వత్థామ హెచ్చరించారు. అరకులోయ,డుంబ్రిగుడ,అనంతగిరి మండలాల పశుసంవర్ధక సహాయకులతో గురువారం ఇక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పశు వ్యాధులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు శీనయ్య, సాంబ ,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎటపాకలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

ఎటపాక: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శుక్రవారం ఎటపాక మండలంలో పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ డివిజన్ నాయకుడు తోట రాజేశ్వరరావు గురువారం తెలిపారు. తోటపల్లిలో కూనవరం, ఎటపాక మండలాలకు చెందిన గ్రామ వలంటీర్లు, సచివాలయ పరిధి కన్వీనర్లతో జరిగే విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొంటారని తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందచేస్తారని, ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాజవొమ్మంగి : మండల వ్యాప్తంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో సబ్‌ఇంజినీర్ సురేష్‌కుమార్ తెలిపారు. ప్రధాన లైన్‌లో మరమ్మతులు, జంగిల్‌క్లియరెన్స్ పను లు చేపడుతున్నందువల్ల విద్యుత్ నిలిపివేస్తున్నట్టు ఆయన చెప్పారు.వినియోగదారులుసహకరించాలని కోరారు.

క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

అడ్డతీగల: గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యానికి కొదవలేదని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక శ్రీఅనంత చక్రరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్ది సేపు క్రికెట్ ఆడి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. అందుకే గ్రామ, పంచాయతీ, మండల స్థాయిల్లో స్పోర్ట్స్ క్లబ్‌లు ఏర్పాటుచేయడంతో పాటు వివిధ క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాల సాధనకు తర్ఫీనిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో నియోజకవర్గం వ్యాప్తంగా 64 జట్లు పాల్గొనున్నాయని, ఈనెల 26 వరకూ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహక కమిటీ సభ్యులు చింతపల్లి రఘు,శరత్ తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ వై.రాంబాబు,ఎంపీపీ బొడ్డపాటి రాఘవ,ఎస్ఐ అప్పలరాజు,ఎంపీటీసీలు నక్కా ఈశ్వరి,వడ్లమూరి రత్నం, అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో పంటకు మేలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రమేష్‌కుమార్

ఎటపాక: మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మేలు చేకూరుతుందని జిల్లా ఉద్యానవనశాఖాధికారి రమేష్‌కుమార్ తెలిపారు. తోటబడి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఎటపాక మండలంలోని నందిగామ, గౌరీదేవిపేట, కూనవరం మండలం పోలిపాక, నర్సింగపేటల్లో మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప పంటను ఆశించే నల్ల తామర పురుగుల ఉధృతిని తగ్గించేందుకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పూత, పిందె సమయంలో పంటకు వేయవలసిన ఎరువులు, పురుగు మందులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఉద్యానవనశాఖ అధికారి రమేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

షిర్డీ సాయి ఆలయంలో అన్న సమారాధన



సింగవరం ఆలయం వద్ద భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న సీఐ,రేంజర్,ఎస్ఐలు



బాబా ఆలయంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కొయ్యూరు: స్థానిక సింగవరం షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం కొయ్యూరు రిజర్వ్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ భారీ స్థాయిలో అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ స్వామినాయుడు, కృష్ణదేవిపేట రేంజర్ భార్గవ్ వర్మ, కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ పాల్గొని భక్తులకు అన్నప్రమాదం వడ్డించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి బావాన్ని కలిగి ఉండాలన్నారు.

రాజవొమ్మంగిలో..

రాజవొమ్మంగి: స్థానిక షిర్డీసాయి ఆలయం వద్ద గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన పోలోజు వెంకటలక్ష్మి, అప్పన్నబాబు దంపతులు, మండలంలోని బడదనాంపల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి పెద్దిరాజు, లక్ష్మిదుర్గ దంపతులు ఆర్థికసాయం అందజేసినట్టు ఆలయకమిటీ తెలిపింది.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీపీ బాక ఈశ్వరి



గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి

డుంబ్రిగుడ: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ బాక ఈశ్వరి తెలిపారు. సొవ్వ పంచాయతీలోని దేముడువలస, మాలివలస, ఒడియా వలస గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించి, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణులు,బాలింతలు, చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బాక సింహాచలం,నర్సింగ్,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులు గంజాయికి దూరంగా ఉండాలి



గాజులబందలో యువతకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్ఐ రవీంద్ర

ముంచంగిపుట్టు: గిరిజనులు గంజాయికి దూరంగా ఉండి అభివృద్ధి పథంలో నడవాలని ముంచంగిపుట్టు ఎస్ఐ కె.రవీంద్ర అన్నారు. మండలంలోని అత్యంత మారుమూల బాబుశాల పంచాయతీలోని గాజులబంద,బల్లుగూడ గ్రామాల్లో గురువారం పోలీసులు గిరిజనులతో సమావేశాలు నిర్వహించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం,పోలీసుశాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గిరిజన యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ,ఉపాధి అవకాశాలను వివరించారు. గంజాయి సాగు,రవాణా వల్ల కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పోలీసుశాఖ నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. ఏ సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.

ప్రభుత్వ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



గత్తుంలో గిరిజనుడికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ,నాయకులు



ఇర్లపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్ష అని పాడేరు ఎమ్మెల్యే కొట్టిగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీలోని పలు గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, ఆసరా తదితర పథకాల వల్ల ఎంతమంది లబ్ధిపొందారో వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరో సారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆమె కోరారు. ప్రభుత్వంపై తెలుగుదేశం నేతలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు ప్రజలు నమ్మరని ఆమె అన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ

మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండగలా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్లు తొలగించారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. వాస్తవానికి అర్హులందరికీ పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. మండలంలో 581 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోరి రవి, ఎంపీటీసీ దారలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం – అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గత్తుం పంచాయతీ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.138 గడపలకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలపై గిరిజనులకు ఎమ్మెల్యే వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని చెప్పారు. శివారు గ్రామాల్లో సైతం రోడ్లు,మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో డ్రైనేజీలు,సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు,సర్పంచ్ పాడి పోతురాజు,ఎంపీటీసీ సభ్యురాలు సంబాయి కొండమ్మ,నాయకులు కామరాజు, సామ్యేల్,జన్ని సింహాచలం,భీమ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు పెద్దపీట – రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం: సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని చిన్న భారంగి, బోర్నగూడెం, ఇర్లపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి నిర్వహించారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, పథకాలు అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. అనంతరం చిన్న బారంగిలో సీతపల్లి శ్రీబాపనమ్మ అమ్మవారి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు మంగా బొజ్జయ్య, పోసు రమేష్ రాజు దొర, ఎంపీటీసీ వంశీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



ఒడియా క్యాంప్‌లో రగ్గులు పంపిణీ చేస్తున్న పోలీసులు

మోతుగూడెం: గిరిజన గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మోతుగూడెం ఎస్ఐ సత్తిబాబు అన్నారు. మండల పరిధిలోని ఒడియాక్యాంప్,ఇంతుకూరువాగు గ్రామాల్లో మాతృభూమి సేవా సంఘం ,ఎస్‌పీ యూత్ సొసైటీల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రగ్గుల పంపిణీ కార్యక్రమంలో ఎస్ఐ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో వైడీవోసీ ఈవో కృష్ణ,ఎస్‌పీ యూత్ సొసైటీ అధ్యక్షురాలు ప్రవల్లిక , శ్రీను ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంతాలలో గ్రామసభ



వంతాల గ్రామ సభలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి నాయుడు

జి.మాడుగుల: మండలంలోని వంతాల పంచాయతీ కేంద్రంలో గురువారం సర్పంచ్ జి.పద్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సమావేశంలో పంచాయతీలో సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి నాయుడు, వైస్ సర్పంచ్ తిరుపతమ్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కార్యక్రమాలను అడ్డుకోవడం తగదు

సాక్షి,పాడేరు: ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కార్యక్రమాలను అడ్డుకుని, తప్పుడు ఆరోపణలు చేయడం తగదని, తప్పుడు విధానాలు మానుకోని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు. పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు,సర్పంచ్‌లు అశ్విజ,బసవన్నదొర, లక్ష్మణరావు,ఎంపీటీసీలు రామకృష్ణపాత్రుడు, ముదిలి సుబ్బమ్మ, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇరడా పల్లి పంచాయతీ డి.సొలములు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఒకరిద్దరు అడ్డుకునే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు.